ఓం నమో భగవతే శ్రీ రమణాయ

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 21-10-2001, పెదఅమిరం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఉపాసనలేకుండా, భక్తిలేకుండా జ్ఞానంకలుగదు. భక్తి పిందిఅయితే జ్ఞానంపండు. భగవంతుడు ఒక్కడే. రూపాలు, నామాలు తేడాఉండవచ్చు. ఎవరు ఏమతంలోఉన్నా, వారి సాంప్రదాయాన్నిబట్టి ఏరూపాన్ని ఆరాధించినా వారు పొందేవస్తువుఒక్కటే. హిందూమతంఅంటే అది ఒక సనాతనధర్మం, ఒకజీవితవిధానం, అది ఒకవ్యక్తిచేత స్థాపించబడినదికాదు. మనం ఎలాజీవిస్తే మనలోఉన్న అజ్ఞానం నశిస్తుందో ఇందులో చెప్పబడింది. ఈభూమి ఎంతకాలంనుండి ఉందో మన సనాతనధర్మంకూడా అంతకాలంనుండి ఉంది. కొంతమంది భగవంతుడిని తల్లిగా దేవిరూపంలో ఆరాధిస్తారు, కొంతమంది తండ్రిగా రాముడు, కృష్ణుడు, శివుడు రూపంలో ఆరాధిస్తారు, కొంతమంది కుమారుడుగా గణపతి, కుమారస్వామి రూపంలో ఆరాధిస్తారు. కాని పరమాత్మఒక్కడే, బ్రహ్మంఒక్కటే. అందులో మీరు, నేను, ఈలోకంలో మనకు కనిపించే నామరూపాలు, మనం ఆరాధించే దేవతలు ఇవిఅన్నీ కల్పించబడినవి. రూపదృష్టి, నామదృష్టిలేకుండా మనం ఉండలేము. ఏదోఒకరూపానికి, నామానికి బంధింపబడిఉంటాము. భగవంతుడిరూపాన్ని, నామాన్ని ఆరాధించి మన నామరూపములనుండి విడుదలపొందాలి. మనోచాపల్యం తగ్గటానికి, అంతఃకరణ శుద్ధికోసం విగ్రహారాధనను పెద్దలుపెట్టారు. తాడు పాముగాకనిపిస్తోంది అనుకోండి మనకు భయం కలుగుతుంది, కర్రతెస్తాము కాని దగ్గరకువెళ్ళి లైటువేసిచూస్తే అదిపాముకాదు అదితాడే అనిమనకు అర్థమయినప్పడు భయంపోతుంది. అలాగే బ్రహ్మమే నీకులోకంగా కనిపిస్తోంది. ఈ నామరూపములుఅన్నీ తలంపులే, ఉన్నది బ్రహ్మంఒక్కటేఅని నీకు అర్థమయినప్పడు, నీలోదేహబుద్ధి పూర్తిగా నశించినప్పడు ఉన్నవస్తువు ఉన్నట్లుగా నీకువ్యక్తమవుతుంది.

ఏ శక్తివలన ఈ సృష్టిఅంతా నడుస్తోందో అది మన హృదయంలోను ఉంది. దానికి నామంలేదు, రూపంలేదు. ఆవస్తువును తెలుసుకోవటానికి కొన్ని నామరూపాలను మనపెద్దలు కల్పించారు. మన హృదయంలోఉన్న నిజం తప్పించి అన్నీ మనోకల్పితములు. మనం మాట్లాడేమాట మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి. మనం చేసేపనులు మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి, మనకువచ్చేతలంపులు మనకు దేవునిదయను సంపాదించిపెట్టాలి. మనంఎవరితోనైనా మాట్లాడేటప్పడు అవగాహనతో మాట్లాడాలి.





మీఅందరికి నేను సహాయంచేయలేకపోవచ్చు. కానిమీరు అందరూబాగుపడాలి, శాంతిగాఉండాలి, సుఖంగాఉండాలి అనికోరుకోవటంలో దారిద్ర్యం ఎందుకు? నీకు భావదారిద్ర్యం ఉండకూడదు. బావదారిద్ర్యంలేకపోతే దేవునిదయ మనకు వస్తుంది. మీక్షేమాన్ని మీరు ఎలాకోరుకొంటున్నారో అలాగ ఇతరులక్షేమాన్ని మీరుకోరుకొంటే, మీమంచిని మీరుఎలా కోరుకొంటున్నారో అలాగ ఇతరులమంచిని మీరుకోరుకొంటే గంటలతరబడి ధ్యానంచేసేవారికంటే భగవంతుని దయముందు మీకుకలుగుతుంది. మూడు, నాలుగు అంగుళాలు ఉన్న నాలుకకు ఆరుఅడుగుల మనిషిని చంపేశక్తిఉంటుంది. నాలుకను స్వాధీనంలోపెట్టుకోవాలి. అంటే మాటవిషయంలో బహుజాగ్రత్తగాఉండాలి. అజాగ్రత్తగాఉంటే అదే నరకాన్ని తీసుకొనివస్తుంది. మాటలవిషయంలో జాగ్రత్తగాఉంటే అదేదేవునిదయను సంపాదించిపెడుతుంది. మనగురించి మనకంటే, మనగురించి భగవంతుడికే ఎక్కువతెలుసు. మనకు తలంపువస్తేగాని మనలోఏమి ఉందో మనకు తెలియదు. మనకు తలంపురాకముందే మనలో ఈవాసన ఉంది అని భగవంతుడికి తెలుస్తుంది.

గమ్యాన్ని పెట్టుకో. గమ్యంలేని జీవితంమంచిదికాదు. నిన్ను అజ్ఞానంలోనుండి, దేహబుద్ధిలోనుండి, పునర్జన్మలనుండి విడుదలచేసే బంగారం నీలోపలేఉంది. మన ఇంట్లోఉన్న బంగారంవలన భోగంవస్తుంది, నీలోపల ఉన్న బంగారంవలన జ్ఞానంవస్తుంది. అందుచేత నీవు ఏవృత్తిలోఉన్నా, నీవు స్త్రీ అయినా పురుషుడుఅయినా, నీకులంఏదిఅయినా నీలోపల ఉన్నవస్తువును తెలుసుకోవటమే నీ జీవితగమ్యం. నీలోపల ఉన్న బంగారాన్ని పట్టుకోవటానికి వీలుగా నీజీవితవిధానాన్ని తీర్చిదిద్దుకో. దేనిని తెలుసుకోవటానికి మీరు సాధనలుచేస్తున్నారో ముందుమీకు అవగాహనఉండాలి. మీరుప్రయాణంఅయ్యి వెళుతున్నారుఅనుకోండి ఎక్కడికివెళుతున్నారో ముందు నిర్ణయించుకొంటారు. అంతేగాని ఎక్కడికి వెళుతున్నామో మాకేతెలియదు, ఏబస్సుముందువస్తే అ బస్సుఎక్కుతాముఅంటే అర్థంలేదు. నీవు యాంత్రికంగాచేసే పనులవలన నీలోపల ఉన్నవస్తువు తెలియదు. భౌతికరంగంలోకాని, ఆధ్యాత్మికరంగంలోకాని మన అర్హతకు మించిఏదీరాదు. ఏదోసాధనచేస్తున్నాముఅంటే ఇది ఒకగంటలోవచ్చేదికాదు, ఒకగంటలో మీ మనస్సుఅణగదు, దీనికి బహుజన్మల కృషి అవసరం. పునర్జన్మను తీసుకొనివచ్చే వాసనలుఅన్నీ బయటకువస్తేకదా నీకు పరిశుద్ధత కలిగేది. మీరుఎంతసాధనచేసినా, ఎన్నియోగాభ్యాసాలుచేసినా మీ మనస్సుకు సూక్ష్మత్వంరావాలి. లోపల ఉన్నవస్తువు సూక్ష్మాతిసూక్ష్మంగాఉంది. నీమనస్సుకు సూక్ష్మత్వంవస్తే అది నీకు

అందుతుంది.

నేనుబ్రహ్మమును, నేనుబ్రహ్మమునుఅంటే ఇప్పడు నీవుఏద్వైతేనేను, నేనుఅంటున్నావో అదిబ్రహ్మంకాదు. అదిదొంగనేను, అదిదేహగతమైననేను, అదిమిధ్యానేను. నీవువిచారణచేసి ఈ మిధ్యానేనును తొలగించుకొంటే నీలోపల ఉన్న బ్రహ్మమే నీకు నిజమైన నేనుగావ్యక్తమవుతుంది. అదిజ్ఞానం. నీవుకానిఇంద్రియాలతోటి, నీవుకాని మనస్సుతోటి, నీవుకాని దేహంతోటి తాదాప్యంపొందుతున్నావు. ఇదికాదు, ఇదికాదుఅని వాటిని తొలగించుకొంటూవెళితే అప్పడునీవు పోతావనిభయపడకు, నీవుపోవు, నీవుఏదిగాఉన్నావో అదేనీకునేనుగా వ్యక్తమవుతుంది. అప్పడునీవు మహావెలుగులోనికి, జ్ఞానంలోనికి, శాంతిలోనికి వెళతావు. అప్పడు నీవుఇంక శవాలను మోయనక్కరలేదు. అదిదానివైభవం. వెళ్ళు, లోపలకువెళ్ళు. లోపల ఉన్నబంగారం నీచేతికిఅందేవరకు లోపలకువెళ్ళు. సత్పురుషులసహవాసంవలన, వైరాగ్యంవలన నీలోతులుపెంచుకొని నీలోపల బ్రహ్మంఎంతలోతులలోఉందో అక్కడివరకు ప్రయాణంచెయ్యి. ధ్యానంచేసేటప్పడు మొదటకష్టంగాఉన్నా చేయగాచేయగా ధ్యానం సహజమవుతుంది. పనిమానివేస్తే ధ్యానంబాగాజరుగుతుంది అనుకోవద్దు, పనిచేస్తున్నాకూడా ధ్యానంజరిగిపోతూఉండాలి. సైకిలునేర్చుకొనేటప్పడు పడిపోతూఉంటాము, మరల త్రొక్కుతూఉంటాము, అప్పడు నేర్వటానికి ఇంకోమనిషి సహాయం అవసరమవుతుంది. కాని సైకిలునేర్చుకొన్నాక బజారులో ట్రాఫిక్‌మధ్యలో త్రొక్కుకొంటూ వెళ్ళిపోతాము. అలాగే ప్రారంభంలో ధ్యానం కొద్దిగాకష్టంగాఉన్నా అది అలవాటుఅయితే నీవు ఏమిచేస్తున్నాకూడా లోపలధ్యానం సహజంగా జరిగిపోతూఉంటుంది. కొంచెంసాధనచేసేటప్పటికే సంతోషంవచ్చేస్తోంది. ఆసంతోషమే భరించలేకపోతున్నాను. నామనస్సు అక్కడఆగిపోతోంది. మీరులోపలకువెళ్ళమంటున్నారు, ఇంకఅదినేను ఎలాభరించగలను అంటున్నాడు. సాధనచేసేటప్పడు మీకు మహిమలురావచ్చు, గౌరవంరావచ్చు వాటిని ఇముడ్చుకోవాలి. వాటివలన గర్వంరాకుండా చూసుకోవాలి. ఇలామధ్యలోవచ్చే విషయాలనుచూసి సంతృప్తిపడవద్దు. వాటిని ఇముడ్చుకోండి. ఈదేహం మరణించకముందే నీవుబ్రహ్మానుభవం పొందాలి. అదే నీజీవితగమ్యం. ఆగమ్యానికి చేరకముందు సాధనలో నీకు అనేక అనుభవాలు రావచ్చుకాని అక్కడఆగిపోవద్దు. నీలోపల ఉన్నబ్రహ్మంతప్పించి అన్నీనీమనోకల్పితములు. మనస్సునుదాటితేకాని నీకుబ్రహ్మానుభవం కలుగదు. అరుణాచలంవెళదామని ప్రయాణంప్రారంభించి మధ్యలో మద్రాసులోఉన్న





ఆకర్షణలనుచూసి అక్కడఆగిపోతే నీవుఅరుణాచలంఎలావెళ్ళగలవు. అలాగే ఈలోకంలోఉన్న ఆకర్షణలనుచూసి, నీకుచేసే సన్మానాలనుచూసి సంతృప్తిపడితే నీప్రయాణంఆగిపోతుంది, గమ్యానికిచేరలేవు. అందువలన గమ్యాన్ని మర్చిపోవద్దు. నేను ఏదోప్రయత్నంచేస్తున్నాను. నా ప్రయత్నంవలన ఒడ్డుకురాలేను. మీదయకావాలిఅని అడుగుతున్నాడు. నీవుప్రయత్నంచెయ్యి, కృషిచెయ్యి, కృషిచేస్తూఉంటే కృపవస్తుంది. కోరిక, కోపంఉన్నచోట సంసారంఉంటుంది. నీవుఇంట్లో పదిమంది మధ్యన ఉండకపోయినా, నీవుఒంటరిగా ఏదోఒకచెట్టుక్రిందకూర్చొన్నా నీకు కోరిక, కోపంవస్తూఉంటే నీవుసంసారంలోఉన్నట్లే. సాధనలో సక్సెస్‌అవ్వటానికి శ్రద్ధ, సహనం రెండూ అవసరంఅని బాబాచెప్పారు. శ్రద్ధవలన నీలోపల ఉన్న బ్రహ్మాన్నితెలుసుకోవాలనే కాంక్ష పెరుగుతుంది, సహనంవలన లోతులుపెరుగుతాయి. మీరు ఏవిషయంగురించి ఆలోచిస్తున్నారో మీబుద్ధికి ఆగుణాలేవస్తాయి. మహాత్ములగురించి ఆలోచిస్తే వారిగుణాలుమనకువస్తాయి, ఏదైనాచెడ్డగురించి ఆలోచిస్తూఉంటే ఆచెడ్డగుణాలే మనకు వస్తాయి.

మనకు పరిస్థితులు అనుకూలంగాఉన్నప్పడు, అహంకారం అణిగిఉన్నప్పడు మనకు జ్ఞానంవచ్చేసింది, ఎంతోశాంతిగాఉంది అనుకొంటాము. అహంకారం విజృంభించినపుడు దానిప్రభావంఎంతఉందో, దానిశక్తిఎంతఉందో మనకు తెలుస్తుంది. అహంకారం విజృంభించినప్పడు ఇదిమంచి ఇదిచెడు అనేదికూడామనకుతెలియదు, ఆప్రవాహంలోకొట్టుకొనిపోతాము. అందువలన వివేకాన్ని కాపాడుకో, ఒక్కక్షణంకూడా ఏమరపాటుపనికిరాదు. ఒక్కక్షణం అజాగ్రత్తగాఉన్నా మాయవచ్చి నిన్నుకమ్మేస్తుంది. నాకుసంతోషంవస్తోందిఅంటున్నావు. సంతోషంఎవరికివస్తోంది? నేనుఅనేమొదటితలంపుకే ఈసంతోషంవస్తోంది. ఈవికారములుఅన్నీ దొంగనేనుకేవస్తున్నాయి. ఈనేనుఎవరు? ఎక్కడనుండివస్తోంది? అనిఆనేనువిచారణచెయ్యి. ఆనేను అణుగుతూఉంటే దానికివచ్చే వికారములుఅన్నీ అణిగిపోతాయి. దానిని విచారణచేసేశక్తి నీకు లేకపోతే మీరు అలాగేఉండండి అంతేగాని ఆనేనును అలంకరించవద్దు. నీసంతోషం ఒకతలంపు, దుఃఖంఒకతలంపు, దేహంఒకతలంపు, లోకంఒకతలంపు, నీవుఆరాధించే దేవుడుకూడాఒకతలంపు. జీవితంఅంతాతలంపులే. కానితలంపులులేనివస్తువు ఒకటి నీ హృదయంలోఉంది. ఆవస్తువునుపట్టుకో. దానిని పట్టుకోవటమే నీజీవితగమ్యం. ఆ ప్రయాణంలోనీవు వెనుకకుచూడవద్దు. నీమనస్సు లోకాన్నిచూస్తోంది, ఇష్టాలు, అయిష్టాలు,

ఉద్రేకాలుచూస్తోంది. ఇదిఅంతాద్వైతం. నీ మనస్సు ఎంతనిజమో నీమనస్సుచేత చూడబడేదికూడా అంతేనిజం. ఈద్వైతందాటకపోతే నీకు అద్వైతానుభవం కలుగదు. వెళ్ళు, లోపలకువెళ్ళు. తెలుసుకో, నీవు ఎవడిగాఉన్నావో వాడిని తెలుసుకోఅంటున్నారు భగవాన్. నీవు శరీరం అనుకొన్నప్పడు బ్రహ్మమే, నీవుమనస్సు అనుకొన్నప్పడు బ్రహ్మమే. ఇష్టాలు, విరోధాలు, గౌరవాలు ఇవిఅన్నీ నిజంకాదు. ఇక్కడ ఆగిపోవద్దు. నీవు ఏబ్రహ్మంగాఉన్నావో దానినితెలుసుకో. బ్రహ్మంగురించి తెలుసుకొన్నవాడు బ్రహ్మంఅవుతాడు నీతలంపులేనీచేతులకుబేడీలు, నీతలంపులేనీకాళ్ళకు సంకెళ్ళు. ఇక్కడ ఆగిపోవద్దు. నీహృదయంలోఒకనిజంఉంది. అదేబ్రహ్మం. నీవుఅక్కడకువెళ్ళి, అక్కడ ఉండటంనేర్చుకో.

స్నేహాలుఎందుకుచేయాలంటే భౌతికంగాను, ఆధ్యాత్మికంగాను పరస్పరం సహకరించుకోవటానికి స్నేహాలుచేయాలి, లేకపోతేస్నేహాలుఅనవసరం. తల్లిబిడ్డను ఏవిధంగాఅయితే క్షమిస్తుందో అలాగే నిజమైన స్నేహితులు ఒకరిపొరపాటును ఒకరుక్షమించుకొంటారు. అందుచేత వారిస్నేహం స్మశానంకువెళ్ళేవరకుఉంటుంది. మీకుఎన్నోబాధలు ఉన్నాయిఅనుకోండి. మీమనస్సు హృదయంవైపుకు పూర్తిగావెళ్ళనక్కరలేదు, కొంచెంఅటువైపుకుజరిగితేచాలు మీకుశాంతివచ్చేస్తుంది, సడన్‌గా మీబాధలుఅన్నీ మర్చిపోతారు. మెలుకువవచ్చాక స్వప్నంఅబద్ధంఅనిమనకుతెలుస్తుంది అలాగే హృదయంలోనికి వెళ్ళాక ఈలోకం, ఈవిషయాలు ఇవిఅన్నీ అసత్యంఅనిమీకుతెలుస్తుంది. హృదయంలోనికివెళ్ళి, అక్కడ స్థిరంగాఉండేవరకు సాధనవిడిచిపెట్టవద్దు, వివేకం విడిచిపెట్టవద్దు. మీరుగమ్యాన్ని చేరుకొనేప్రయత్నంలోపడిపోవచ్చు, పడిపోయామని ప్రయత్నంమానవద్దు. మీకుజీవితంలో అనుకూలపరిస్థితులు, ప్రతికూలపరిస్థితులువస్తూఉంటాయి. ఆపరిస్థితులుమధ్య మనం సాధనచేసుకొంటూవెళ్ళాలి. ఈదేహానికిమరణంరాకముందే సద్వస్తువునుపొందాలి. తాడునుపాముఅనుకొంటే ప్రమాదంలేదుగాని పామునుతాడుఅనుకొంటే ప్రమాదంవస్తుంది. అలాగే ఒకమంచివాడిని చెడ్డవాడుఅనుకొంటే ప్రమాదంలేదుగాని చెడ్డవాడిని మంచివాడుఅనుకొంటే ప్రమాదంలోపడతారు. అందువలన స్నేహాలవిషయంలో జాగ్రత్తగాఉండండి.





ఓం నమో భగవతే శ్రీ రమణాయ

## సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహభాషణములు, 24-10-2001, శృంగవృక్షం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

కొంతమంది జీవితంపొడుగునా ఇతరులగురించి ఆలోచిస్తారు, ఇతరులగురించి జీవిస్తారు, వారిటైముఅంతా ఇతరులగురించి ఖర్చుపెడతారు. వారిగురించివారు ఆలోచించుకోరు. ఇటువంటివారిని కొంతమందిని భగవంతుడు పంపిస్తాడు. అలాంటి వ్యక్తులలో వివేకానందుడుఒకడు. వివేకానందుడు మొదట ఆర్థికంగా చాలా ఇబ్బందిపడ్డాడు. నీవు ఇబ్బందిపడుతున్నావుకదా అన్నంకోసం అమ్మను అడుగు అని రామకృష్ణుడుచెప్పాడు. కాని నరేంద్రుడు అక్కడకువెళ్ళి జ్ఞానంకోసం అడిగేవాడు. దేవినిచూసేటప్పటికి నాకుఅన్నం అడగాలని ఉండటంలేదు, జ్ఞానంఅడగాలని అనిపిస్తోంది, జ్ఞానంఅడుగుతున్నానుఅని వివేకానందుడు చెప్పేవాడు. అది ఆయనయొక్కవైభవం. రామకృష్ణుడు అమ్మనుపూజించేవారు. దుర్గను స్మరించి స్మరించి, ధ్యానించి ధ్యానించి దేహభావనకు ఆయన దూరంఅయ్యాడు. ఏదైనా అమ్మసంకల్పం అనేవాడు రామకృష్ణుడు. దానివలన వ్యక్తిభావన తొలగిపోతుంది. మనం ఏమనుకొంటాముఅంటే వారువచ్చారు, వీరురాలేదు, వారుఅలాచేసారు అని అనుకొంటాము. దీనివలన అహంభావనపెరిగిపోతుంది. చదువుకోసం ఇంగ్లాండ్‌వెళతానుఅని తల్లితో గాంధీగారుచెప్పినప్పడు ఆయన తల్లిఏమిచెప్పారుఅంటే అక్కడ సారాత్రాగుతారు, మాంసంతింటారుఅని చెపుతున్నారు. అలాఅయితే నీవుఅక్కడకువెళ్ళవద్దు. నీవు పెద్దచదువులుచదవాలని, డబ్బుసంపాదించాలని నాకులేదుఅని చెప్పింది. నేను సారాత్రాగను, మాంసంముట్టనుఅని తల్లికి మాటఇచ్చి గాంధీగారు ఇంగ్లాండ్‌వెళ్ళారు. నేను ఎప్పడైనా ఉద్రేకంగా మాట్లాడుతూఉంటే, నామాటగాని, ప్రవర్తనగాని సరిగాలేకపోతే నాకు చెప్ప నేను సవరించుకొంటానుఅని గాంధీగారు భార్యతో చెప్పేవారు. I Love my Mother, But my Mother is India. నేను అమ్మనుప్రేమిస్తాను, కాని మాఅమ్మ భారతదేశంఅని గాంధీగారు, ఇంకా కొంతమంది పెద్దలు చెపుతూఉండేవారు. అనేకమంది దేశంకోసం వారి జీవితాలను త్యాగంచేసారు.

మరణించే దేహంతో ఇప్పడు మనకు ఎలా తాదాప్యంఉందో అలాగ మరణంలేని వస్తువుతో తాదాప్యం రావటంకోసం నెమ్మదిగా, స్థిరంగా సాధనచేసుకొంటూవెళ్ళాలి. మన